# The touch of love

An initiative of Rotary Club of Banjara Hills Charitable Trust

Rotary
BANJARA HILLS

# sparsh hospice

a serene and dignified departure

## A FREE HOME FOR TERMINALLY ILL CANCER PATIENTS

*"You matter to the last moment of your life, and we will do what we can, not only to help you die peacefully, but to live until you die"*

*Dame Cicely Saunders*
*Founder of the Modern Hospice Movement*

## What is a hospice?

Death with dignity and comfort are the cornerstones of hospice care. In the face of terminal illness, families and patients fight a prolonged battle with cancer. Numerous chemo sessions and radiations affect the patient and families emotionally, physically and of course, financially. The family's final point of despair is when they are informed by their medical team that the disease has progressed to a stage where no active treatment will help. (And also that the cancer treatment is being stopped as the disease cannot be controlled).

This is when Sparsh Hospice extends its hand to those patients and families, to give them confidence that the patient is not dying in pain and discomfort, away from family.

Dying alone in sterile, impersonal surroundings, away from friends and family is one of the greatest fears anyone can experience. Sparsh Hospice provides a 'home like' abode to those patients to keep them comfortable and as pain free as possible, amidst their loved ones. Sparsh Hospice also provides, to the greatest extent possible, counselling services ensuring emotional and spiritual well-being of the families. Sparsh also helps the families cope with the loss of their loved ones.

## Other Services Available

Our palliative care nurse visits the patient initially to evaluate and treat the symptoms accordingly. Periodic visits are made by our palliative care physicians/ counsellors/ social worker along with our nurse, as felt necessary. Our goal is to keep the patient comfortable and pain free in the familiar surroundings of his/her home and family for the remaining period of his/her life.

## Out Patient Consultancy

Initially, few of the terminally ill cancer patients need neither in-house hospice nor home care hospice. They only need symptomatic treatment for pain and wounds. Sparsh follows up patient care for these patients by keeping in telephonic contact with them and their families between visits.



The time at the end of life is different for each person. Each individual has unique needs for information and support. Some of the key services we provide at Sparsh to the patients and families include:

- Pain relief and palliation using opioids (drugs like morphine) where required.
- Symptomatic management of medical issues like vomiting, breathlessness, constipation etc.
- Wound care, bleeding and ulcer care, tube feeding and other nursing care.
- Keep the person company - talk, watch movies, read or just be with the person. Even when patients cannot speak or smile, their need for companionship remains. The patient can no longer recognize you, but they may still draw comfort from your touch or the sound of your voice.
- Allow the person to express fears and concerns about dying, such as leaving family and friends behind.
- Be prepared to listen and willing to reminisce about the person's life.
- Respect the person's need for privacy
- Avoid withholding difficult information. Most patients prefer to be included in discussions about issues that concern them.

**All these services are provided free of cost at Sparsh Hospice**

**CONTRIBUTION DETAILS OVERLEAF**

# స్పర్ష్ : ఆఖరి దశలో ఉన్న క్యాన్సర్ బాధితులకు పూర్తి ఉచితంగా హాస్పీస్ సేవలు





## హాస్పీస్ అంటే ఏమిటి ?

మరణమంటే భయం లేకపోవచ్చు! కాని మరణ సమయంలో ఎటువంటి దుర్భర పరిస్థితులను ఎదుర్కొనాల్సి వస్తుందోనన్న భయం మాత్రం మనల్ని లోలోపలే తీవ్రంగా పీడిస్తుంది. ఆ అంతిమ ఘడియల్లో అయినవాళ్లు, ఆత్మీయులెవరూ పక్కన లేకుండా, మానవీయ స్పర్శకు నోచుకోకుండా, ముక్కు, నోట ట్యూబులు, గొట్టాలతో ఎక్కడో ఆసుపత్రి గదుల్లో - యంత్రాల మధ్య మరణించాలని ఎవ్వరమూ కోరుకోం! సేవలూ సపర్యలూ లేకుండా, ఆఖరి క్షణాల్లో అనాథలా వదిలేస్తారేమోనన్న భయం ఎంతో మందిని వేధిస్తుంటుంది. మరోపక్క మరణ సమయంలో బాధలు, నొప్పులు ఎంత తీవ్రంగా ఉంటాయోనన్న భయాలూ ఎక్కువే.

అవకాశం ఉన్నంత వరకూ-అవసాన కాలాన్ని మన ఇంట్లో, మన హృదయానికి దగ్గరైన మనుషులు, పరిసరాల మధ్య పెద్దగా బాధలేవీ తెలియకుండా, సునాయాసంగా దాటెయ్యాలని ఆశపడటం సహజం. ఈ ఆఖరి ఆశలకు ఆసరాగా నిలిచేదే "స్పర్ష్ హాస్పీస్." క్యాన్సర్ వంటి తీవ్రఅనారోగ్యంతో పోరాడి మృత్యుముఖంలో ఉన్న వారికి, వారి కుటుంబానికి స్వాంతన సేవందించటం దీని ప్రత్యేకత. క్యాన్సర్ బాధితులకు వైద్యబృందం ఇక వైద్యపరంగా చెయ్యగలిగిందేమి లేదని నిర్ధారించి, చికిత్సలు - పరీక్షలన్నీ నిలిపివేసిన తర్వాత - అప్పుడు మొదలవుతుంది "హాస్పీస్" సంరక్షణ. తుది ఘడియల్లో రోగి సాధ్యమైనంత సౌకర్య వంతంగా ఉండేందుకు సేవలందించడమే దీని లక్ష్యం, ఆ సమయంలో రోగికి శారీరకంగా అవసరమైన సపర్యలు, మానసిక స్వాంతన కోసం కౌన్సెలింగ్ వంటివన్నీ ఇక్కడ అందిస్తారు. ఇక్కడి సేవలు అంతిమ దశలో ఉన్న పిల్లలు, పెద్దలు, వృద్ధులు. ఏవయసు వారికైనా లభ్యం.

## స్పర్ష్ వద్ద అందుబాటులో ఉన్న మరిన్ని సేవలు:

### రోగి ఇంటి వద్దే స్పర్ష్ సేవలు

స్పర్ష్ నుండి డాక్టరు కాని నర్సు కాని మీ ఇంటి వద్దకే వచ్చి క్యాన్సర్ రోగిని పరీక్షించి వారి సేవకు సక్రమ నిర్వహణ పద్ధతులు మీకు వివరించి మరియు వారి బాధ లక్షణాలకు తగ్గ ఉపశమనం సూచిస్తారు. ఈ విధంగా నియమిత కాలంలో వస్తుంటారు మరియు ఫోన్ ద్వారా కూడా అవసరమైన సూచనలను అందిస్తారు.

### అవుట్ పేషంట్ సేవలు:

నయం కాని క్యాన్సర్ రోగులలో కొంతమందికు ముందునుండే ఇంటి వద్ద నుండి కానీ, హాస్పిస్ లో అడ్మిట్ చేసుకుని ట్రీట్ చేయాల్సిన అవసరం వుండకపోవచ్చు. అలాంటి వారు ఔట్ పేషెంట్ సేవల ద్వారా మందులు తీసుకొని ఇంటికి వెళ్లిపోవచ్చును. మళ్లీ వారం/ పది రోజుల్లో ట్రీట్‌మెంట్ తరువాత వచ్చి చూపించుకోవచ్చు. అలాంటి వారికి ఫోను ద్వారా కూడా అందుబాటులో వుంటాము.

తుది రోజుల్లో అందరి పరిస్థితీ ఒకేలా ఉండదు. ఆసమయంలో ఏ ఇద్దరి అవసరాలు ఒకేలా ఉండకపోవచ్చు. రోగి పరిస్థితిని గమనించి ఇక్కడ సేవలందిస్తారు. వీటిలో ముఖ్యమైనవి.

- నొప్పి, బాధ తెలియకుండా నార్కొటిక్స్ సహా రకరకాల మందులతో ఉపశమన చికిత్స.
- తీవ్రంగా వేధించే వాంతులు, ఊపిరాడకపోవటం, మలబద్ధకం వంటి లక్షణాల నుంచి ఉపశమనానికి వైద్యపరమైన సేవలు.
- పుండ్లు, రక్తస్రావం వంటి వాటికి సంరక్షణ, అవసరమైతే ట్యూబులతో నేరుగా లోపలికి ఆహారాన్ని ఇవ్వటం తదితర నర్సింగ్ సపర్యలు.
- తోడున్నామన్న భరోసా - రోగితో మాట్లాడుతుండటం, కలిసి సినిమాలు చూడటం, పుస్తకాలు చదవటం - ఏమీ లేకపోతే కనీసం వారికి స్వాంతనగా పక్కన కూర్చోవటం. రోగి మాట్లాడలేకపోతున్నా, నవ్వలేక పోతున్నా వారు తమకో మనిషి తోడుండాలని కోరుకుంటూనే ఉంటారు. రోగి మనల్ని గుర్తుపట్ట లేక పోతున్నా సరే, మన స్పర్శ, మన మాట, మన గొంతు వారికి ఎంతో ఊరటనిస్తుండొచ్చు.
- మనసులోని భయాలు, ఆందోళనలన్నీ చెప్పకునేందుకు అవకాశం కల్పించటం, కుటుంబాన్నీ, స్నేహాన్నీ వదిలి వెళ్లిపోతున్నామన్న వారి వేదనను పంచుకోవటం.
- వారి మాటలు, వారి గత జ్ఞాపకాలు వినేందుకు సిద్ధంగా ఉండటం.
- ఏకాంతాన్ని కోరకుంటుంటే గౌరవించటం.
- దాపరికాలు లేకుండా వైద్యపరంగా అన్నీ వారితో చర్చించటం. చాలా మంది తమకు వివరాలన్నీ చెప్పాలని, కీలక నిర్ణయాల్లో తమనూ సంప్రదించాలని కోరుకుంటుంటారు.

**ఈ సేవలు అన్ని స్పర్ష్ లో ఉచితంగా లభించుతాయి.**

**Contributions to this project can be monetary or in kind.**
Monetary donations can be by cheque payable to 'Rotary Club of Banjara Hills charitable trust' or payable online at www.sparshhospice.org or by NEFT. Account details are as follows:

| | | | |
|---|---|---|---|
| Bank | YES Bank | Branch | Road # 12, Banjara Hills |
| A/C No. | 025094600000400 | | |
| IFSC Code | YESB0000250 | | |

sparsh hospice
a serene and dignified departure
CENTRE FOR PALLIATIVE CARE
An initiative of Rotary Club of Banjara Hills, Hyderabad

Plot No.85, (8-2-703/2/1), Road No.12, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India
+91 40 2338 4039 +91 99635 04253
hospicesparsh@gmail.com, info@sparshhospice.org
www.sparshhospice.org